## నేడు మంత్రి పొంగులేటి పర్యటన

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 19: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో మంగళవారం పర్యటించనున్నారు. ములకలపల్లి మండలం మంగపేట పీహెచ్‌సీ, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం పంచాయతీ భవనాలను ప్రారంభిస్తారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

సారపాక, ఆగస్టు 19: బూర్గంపహాడ్ మండలం సారపాకలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు సుందరయ్యనగర్, తాళ్లగొమ్మూరు, పాత సారపాక, భాస్కర్‌నగర్, ఎస్టీ కాలనీల్లో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని సొసైటీ మాజీ అధ్యక్షుడు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సారపాక, ఆగస్టు 19: సారపాక సబ్‌స్టేషన్ పరిధిలోని 33కేవీ, 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8నుంచి 11గంటల వరకు సారపాక, మోతే, ఇరవెండి గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.







సారపాక: పాయంకు రాఖీ కడుతున్న సీతక్క, మణుగూరుటౌన్‌లో.. సారపాక: రేగా కాంతారావుకు రాఖీ కడుతున్న అక్కలు, రామవరం: చైర్‌పర్సన్ కాపుసీతాలక్ష్మి, దుమ్ముగూడెంలో..



అన్నపురెడ్డిపల్లి: సోదరులకు రాఖీ కడుతున్న సోదరి

## రక్షాబంధన్ వేడుకలు

అన్నా చెల్లెళ్లు.. అక్కా తమ్ముళ్ల అనురాగానికి, అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఒక్కరోజు ముందుగానే సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టేందుకు స్వగ్రామానికి వచ్చి సోదరీమణులు ప్రేమతో తమ అన్నాతమ్ముళ్లకు నుదుటిన బొట్టు పెట్టి, హారతి పట్టి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అన్నలు తమ చెల్లెళ్లకు అక్షింతలు వేసి ఆశీర్వాదాలు అందించారు. రాఖీ కట్టినందుకు అన్నా, తమ్ముళ్లు ప్రేమతో కానుకలు సమర్పించి ఆనందాన్ని పంచుకున్నారు.

**- నమస్తే నెట్‌వర్క్**



అశ్వారావుపేట రూరల్: తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్కలు






చర్ల: తేగడ శ్రీసరస్వతి విద్యామందిర్‌లో..,అశ్వారావుపేట టౌన్: యాచకురాలిచే రాఖీ కట్టించుకుంటున్న యువకుడు, చంద్రుగొండ: అన్నలకు రాఖీలు కడుతున్న చెల్లెళ్లు, ఆళ్లపల్లి : మర్కోడులో..






కొత్తగూడెం: రాఖీ వేడుకల్లో అన్నాచెల్లెళ్లు , పాల్వంచ: కొత్వాలకు రాఖీ కడుతున్న ముస్లిం మహిళ, లక్ష్మీదేవిపల్లి: సోదరులకు రాఖీల కడుతున్న మహిళలు, కొత్తగూడెం అర్బన్: రాఖీలు కడుతున్న మహిళలు







చుంచుపల్లిలో, కరకగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో..అశ్వారావుపేట టౌన్: రాఖీ కడుతున్న చిన్నారి, పాల్వంచ: రాఖీ వేడుకల్లో పాల్గొన్న సింధుతపస్వీ, పాల్వంచ: రాఖీ కడుతున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సభ్యులు

## NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Bhadrachalam Branch Rep. by its Branch Manager it is stated that **Smt. Gudavarthi Venu,** D/o Raju, aged: 33 years; House wife; R/o Mallelamadugu village, Nellipaka Revenue village, Aswapuram mandal, Bhadradri Kothagudem district, is creating mortgage against her property shown below as surety for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

RCC Building bearing H.No.4-31 with a plinth area of 546 Sq.feet; in the house site of an extent of 534 Sq.yards Situated at Mallelamadugu village, Nellipaka Revenue village, Aswapuram mandal, Bhadradri Kothagudem district. **Document No : 968/2016** bounded by : **East** : CC Road, **West** : Thimisetti Venkateswarlu **North :** Bodupalli Venkanna, **South:** Grama Panchayath Road

**P.GANESH BABU**
Advocate, Kothagudem.
Cell : 9849246278

Kothgaudem
Date:19-08-2024

## రుణమాఫీకి దరఖాస్తు చేసుకోండి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 19: రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివరామప్రసాద్ సోమవాం ఒక ప్రకటనలో కోరారు.

## NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. **Kothagudem Branch** Rep.by its Branch manager it is stated that **Kancharla Praveen,** S/o. Nagaraju, 28 years, Occ: private employee, H.No. 2-2-91, Sainagar, Palvoncha town and mandal, Bhadradri Kothagudem district, is creating mortgage against his property shown below as surety for the proposed loan. if anybody having any objection, they can send the objections to me or to my client within 10 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**SCHEDULE OF THE PROPERTY**

RCC Building bearing H.No. 2-2-91, (PTIN No. 1108000624) with a plinth area of 200 Sq.feet in the house site of an extent of 132-13 Sq.yards or 110.47 Sq.meeters situated at Old Palvoncha, Palvoncha town and mandal, Bhadradri Kothagudem District. SRO limits of Kothagudem bounded by : **East :** House of Kakati Veeramma, **South:** House of Charla Lakshmi, **West :** Galli Road, **North :** Municipal Road,

**P.GANESH BABU**
Advocate, Kothagudem.
Cell : 9849246278

Kothgaudem
Date:19-08-2024

## NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Bhadrachalam Branch Rep. by its Branch Manager it is stated that **Pilli Upender,** s/o Pilli Sathaiah, aged: 37 years; R/o 1-16/3, Tekulacheruvu village; Bhurgampad Revenue village and mandal, Bhadradri Kothagudem district is creating mortgage against his property shown below as surety for the proposed trade loan. If anybody having any objection they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

RCC building in a plinth area of 621.80 Sq.feet and RCC L&B in a plinth area of 24 Sq.feet in the house site of an extent of 414-56 Sq.yards bearing H.No.1- 16/3 Situated at Tekulacheruvu village; H/o Bhurgampad Revenue village and mandal, Bhadradri Kothagudem district and SRO limits of Burgampad, **Document No : 148/2024** is bounded by : **East** : House of Bandaru Ramanadham 38 feet, **West :** Gramapanchayath Road 36'.03", **North** : House of Bandaru Venkanna 101', **South:** House of Jakkula Lingaiah 100'.

**P.GANESH BABU**
Advocate, Kothagudem.
Cell : 9849246278

Kothgaudem
Date:16-08-2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

**INDUSIND BANK LTD.**
**COMMERCIAL VEHICLE FOR SALE**

1). BAJAJ RE CNG 4S Fi BS VI, MODEL : 2023, TS04UE 4630, 2). BAJAJ RE CNG 4S Fi BS VI, MODEL : 2023, TS 04UE 5039, 3). BAJAJ MAXIMA CARGO BS VI, MODEL: 2022, TS26TA 3622, 4). BAJAJ MAXIMA CARGO BS VI, MODEL: 2022, TS26 TA 3623

**Cell:9959401146**
Polas Juice Point Lane, ZP Centre, Beside's Sidhardh Hospitals, Khammam.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు



సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

# ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు





దుమ్ముగూడెం: లూయిస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు, చర్లలో ఫొటో గ్రాఫర్ల నివాళి, చంద్రుగొండ: కేక్ కట్ చేస్తున్న ఎస్సై స్వప్న

దుమ్ముగూడెం, ఆగస్టు 19: మండలంలోని ములకపాడులో మహేంద్ర ఫొటో స్టూడియోలో ఫొటోగ్రాఫర్లు సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. తొలుత ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాక్వెస్ మాండే డాగురె చిత్రపటానికి సీనియర్ ఫొటోగ్రాఫర్లు, లోహిత ఫొటోస్టూడియో అధినేత పూదోట సూరిబాబు, పుట్టా శ్రీరామమూర్తిలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మడకం మహేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫొటోగ్రాఫర్ల సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచన చేసి ఆదుకోవాలని, ఫొటోగ్రాఫర్లకు కార్యాలయ భవనం కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల కార్యదర్శి దారిశెట్టి రవి, కోశాధికారి శ్యామల రవివర్మ, ఫొటోగ్రాఫర్లు పిలకా నాగేశ్వరరావు, చిన్నబాబు, పవన్, జంపన్న, బాలరాజు, గంగరాజు, సర్వేశ్వరరావు, సాయి పాల్గొన్నారు.

**చర్లలో..**

చర్ల, ఆగస్టు 19: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని చర్లలో ఫొటోగ్రాఫర్లు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు మాట్లాడుతూ ఎందరో ఫొటోగ్రాఫర్లు తమ ప్రతిభతో సంచలనాలు సృష్టిస్తున్నారన్నారు. ఫొటోగ్రఫీకి మానవ జీవితానికి ఉన్న అనుబంధం ఉందని గతాన్ని మరిచిపోకుండా నిత్యం ఎన్నో తీపిజ్ఞాపకాలను గుర్తుచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు తాండవరాయుడు, ఇర్పా తిరుపతిరావు, కిరణ్, ముక్కాల శివ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రుగొండలో..**

చంద్రుగొండ, ఆగస్టు 19: ఫొటోగ్రఫీ డే సందర్భంగా చంద్రుగొండలో సోమవారం జరిగిన వేడుకలో ముఖ్య అతిథిగా ఎస్సై జి.స్వప్న పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు గుర్రం సురేష్, బాధ్యులు గుగులోత్ హనుమా, బండ్ల నాగరాజు, రవి పాల్గొన్నారు.

**మణుగూరులో..**

మణుగూరు టౌన్, ఆగస్టు 19: మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫి పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పలువురు ఫొటోగ్రాఫర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమ్మా నాన్న వృద్ధాశ్రమంలో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు కృష్ణమోహన్, గాజుల పూర్ణచందర్‌రావు, పుసులూరి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

**సారపాకలో..**

సారపాక, ఆగస్టు 19: ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని మండల, జిల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో సారపాకలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కన్వీనర్ పంపన రమేష్, మండల అధ్యక్షుడు దాసరి బాలకృష్ణ, కార్యదర్శి ఆవుల వెంకటరమణారెడ్డి, కోశాధికారి మేడి శేషగిరి తొలుత లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు బిజ్జం కృష్ణారెడ్డి మరణించి నాలుగేళ్లు కావడంతో కుమారులు యశ్వంత్‌రెడ్డి, కుమార్తె జోషితకు సంఘం తరపున రూ.10వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు రాంగోపాల్‌రెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సారపాకలో..



మణుగూరు టౌన్‌లో..

## 23న పెన్షన్ లోక్ అదాలత్

మణుగూరు టౌన్, ఆగస్టు 19: కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఈ నెల 23న జరిగే పెన్షన్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణియులు పెన్షన్‌లో సమస్యలు, సందేహాలు, సలహాలు నివృత్తి కోసం పీవీ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో జరిగే పెన్షన్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 'క్యాచ్ అఫ్ రూల్'కు నిరసన

పాల్వంచ, ఆగస్టు 19: మెరిట్ కం సీనియార్టీ, క్యాచ్ అఫ్ రూల్ విధానంతో ప్రమోషన్లలో రిజర్వేషన్లు కోల్పోతున్నామని ఎస్సీ, ఎస్టీ ఎంపాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపించారు. ఈ విధానానికి వ్యతిరేకంగా వారు సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కూరపాటి రమేష్, వరకూటి శ్రీనివాస్, దామల్ల శ్యాంసుందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీకి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 19: రైతుల రుణమాఫీకి సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌ను ఏవో కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి(ఏవో) రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది మంగళవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు పనిచేస్తుందని పేర్కొన్నారు. మూడు విడతల్లో రుణమాఫీ అందని రైతులు తమ ఫిర్యాదులను ఇవ్వవచ్చని పేర్కొన్నారు.

## గురుకులంలో ప్రవేశానికి రేపు స్పాట్ కౌన్సిలింగ్

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 19: స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రవేశానికి ఈ నెల 21న ఉదయం 11 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని ప్రిన్సిపాల్ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో 13, ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్‌ఈసీలో 16, సీఈసీలో 9 సీట్లు ఉన్నాయని వివరించారు.


## వైద్య శిబిరాలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ దినేష్

టేకులపల్లి, ఆగస్టు 19: మండలంలోని సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సోమవారం పెట్రాంచెలక, కొత్త తండా, కిష్టారం, తొమ్మిదోమైలుతండా, రాంపురం, గంగారం, దుబ్బతండా, బొమ్మనపల్లి, మంగలితండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.


## డీపీవో పర్యటన



పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న డీపీవో

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 19: మండలంలోని వివిధ పంచాయతీల్లో జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) చంద్రమౌళి సోమవారం పర్యటించారు. డీఎల్‌పీవో రమణ, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవో ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవోకు నివాళి



నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో, ఉద్యోగులు

చుంచుపల్లి, ఆగస్టు 19: మండల పంచాయతీ అధికారి(ఎంపీవో) గుంటి సత్యనారాయణ ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. ఎంపీడీవో కార్యాలయంలో మృతదేహాన్ని ఎంపీడీవో వీడీవీ అశోక్‌కుమార్, ఉద్యోగులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న కలెక్టర్



రామయ్య సన్నిధిలో కలెక్టర్ జితేష్ వీ పాటిల్

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 19: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ సోమవారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు, అధికారులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో రమాదేవి, ఉద్యోగులు, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

## వైభవంగా హయగ్రీవ జయంతి



హయగ్రీవుడికి పూజలు చేస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 19: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం హయగ్రీవ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ పరిధిలోని హయగ్రీవుడికి ఉపాలయంలో పండితులు వేదమంత్రాలు, భక్తుల శ్రీరామ నామస్మరణల నడుమ ఉదయం ప్రత్యేక స్నపనం, తిరుమంజనం జరిపారు. చిన్నారులకు దేవస్థానం ఆధ్వర్యంలో పలకలు పంపిణీ చేశారు. ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ మేరకు యాగశాలలో మహాపూర్ణాహుతి నిర్వహించి కుంబప్రోక్షణ, పవిత్రారోపణంతో ముగింపు పలికారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

**నేటి నుంచి నిత్య కల్యాణాలు**

పవిత్రోత్సవాల సందర్భంగా నిలిపివేసిన నిత్యకల్యాణాలు మంగళవారం నుంచి పునఃప్రారంభం కానున్నాయి.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు అస్వస్థత

మణుగూరు టౌన్, ఆగస్టు 19: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర జ్వరంతో మణుగూరు 100 పడకల ఆస్పత్రిలో చేరారు. వైద్యులు సోమవారం రేగా కాంతారావు ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి పర్యవేక్షణలో ఉంచారు. కాగా టైఫాయిడ్, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు రేగా కాంతారావును పరామర్శించారు.

## వైద్యురాలిపై హత్యాచారానికి నిరసన



నిరసన తెలుపుతున్న సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 19: కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారాన్ని నిరసిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు మంగళవారం జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ, అక్కడ మానవహారం నిర్వహించారు. సాబీర్‌పాషా (జిల్లా కార్యదర్శి), దుర్గరాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గుండెపిన్ని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

టేకులపల్లి, ఆగస్టు 19: టేకులపల్లిలో సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గుగులోత్ రాంచందర్, బానోత్ వీరన్న, ఇస్లావత్ రవీందర్, తేజావత్ శ్యాం, కె.సతీష్, యువరాజు తదిత రులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఏడీఈకి డీఈగా ఉద్యోగోన్నతి



ట్రాన్స్‌కో డీఈగా ఉద్యోగోన్నతి పొందిన జీవన్‌కుమార్‌ను అభినందిస్తున్న ఉద్యోగులు

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 19: భద్రాచలం ట్రాన్స్‌కో ఏడీఈగా పనిచేస్తున్న జీవన్‌కుమార్ డివిజనల్ ఇంజినీర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ట్రాన్స్‌కో ఉద్యోగులు సోమవారం కార్యాలయంలో జీవన్‌కుమార్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ట్రాన్స్‌కో ఏఈలు, స్థానిక ఉద్యోగులు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్‌ల్యాంప్‌లు, వాలీబాల్ కిట్లు పంపిణీ



క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు, గిరిజనులకు సోలార్ ల్యాంపులు అందజేస్తున్న సీఐ అశోక్‌కుమార్, ఎస్సైలు

దుమ్ముగూడెం, ఆగస్టు 19: మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో గిరిజన గ్రామం గద్దమడుగులో గ్రామస్తులు, క్రీడాకారులకు దుమ్ముగూడెం సీఐ అశోక్‌కుమార్ సోమవారం సోలార్‌ల్యాంప్‌లు, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో యువతలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికితీయడం కోసం యువతకు అవసరమైన క్రీడాకిట్లను పోలీసుశాఖ అందిస్తుందన్నారు. అదేవిధంగా గ్రామంలో గిరిజనుల అవసరాల నిమిత్తం సోలార్ ల్యాంప్‌లను సైతం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకటప్పయ్య, గణేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.